నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 11 మే 2024 పేజీలు 8

## మరింత సేవచేసే అవకాశమివ్వండి- దేవినేని అవినాష్

విజయవాడ తూర్పు మేజర్ న్యూస్:12,13, 14,9 డివిజన్ లలో తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ రోడ్ షో నిర్వహించారు.ఈ శందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీర్చటానికి వైసిపి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.ఈ డివిజన్ లలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు.ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని చెప్పారు.పథకాలకు నిధులు విడుదల చేయాలని హై కోర్టు చెప్పటం ప్రతిపక్ష పార్టీలకు చెంప పెట్టులాంటిది అని అన్నారు.స్థానిక ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ చేసాను అని చెప్పుకోవటానికి ఏమి లేదని, అసమర్థ ఎమ్మెల్యే గా గద్దె రామ్మోహన్ మిగిలిపోయాడని ఆయన ఎద్దేవా చేశారు.ఒక్క అవకాశం ఇవ్వండి మీ కోసం మరింత కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు.నెహ్రూ బిడ్డగా మీ కుటుంబంలో ఒకడిగా పని చేసానన్నారు.తనను గెలిపిస్తే పది రెట్లు ఎక్కువగా మీకు సేవ చేస్తానని,నన్ను దీవంచండని అవినాష్ కోరారు.







## 'జగన్' అధికారంలోకి వస్తే..
# మీ భూమి మీది కాదు!

- గన్నవరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు
- పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు
- గన్నవరం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

గన్నవరం, మే 10, మేజర్ న్యూస్: మే నెలలో సైతం వరుణ దేవుడు మనల్ని కరుణించాడు. అనుమానం లేదు. గెలుపు మనదే. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు వర్షాన్ని, ఎండలను లెక్క చేయకుండా కూటమి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. వరుణ దేవుడు మీ సంకల్పం చూసి భయపడుతున్నాడు.గెలుపే ధ్యేయంగా పని చేస్తున్న మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుంటా. గన్న వరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు. చివరి గడియకు వచ్చాం. మూడు రోజుల్లో ఎన్నికలు ముగియనున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ లో ఒక పెద్ద సైకో ఉన్నాడు. గన్నవరంలో ఒక పిల్లసైకో ఉన్నాడు.ఈ పిల్ల సైకో తిన్నింటి వాసాలు లెక్క పెట్టేవాడు.కబడ్దార్ గుర్తుపెట్టుకోవాలి. రాజకీయ రౌడీలను తుంగలో తొక్కేస్తాం. తరువాయి 2లో..

## పోలింగ్ సజావుగా జరిగేందుకు
## కృషి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



7లో..



## గతంలో ఎన్నడూ జరగని నిజమైన అభివృద్ధి
## జగనన్న ప్రభుత్వ హయాంలోనే జరిగింది

3లో..

## బాబు ఆపు నీ డాబులు
### ఎమ్మెల్యే అనిల్ కుమార్



4లో..

## రాష్ట్రానికి పట్టిన శని చంద్రబాబు

-వాసిరెడ్డి పద్మ
-మహిళాభ్యుదయానికి అండగా నిలిచిన జగన్
-చంద్రబాబు పాలనలో అడుగడుగున మహిళలపై దాడులు
-పశ్చిమంలో భారీ మహిళా ర్యాలీ

విజయవాడ పశ్చిమ , మేజర్ న్యూస్ : రాష్ట్రానికి పట్టిన శని చంద్రబాబును తరిమికొట్టడానికి రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మహిళలు సిద్ధంగా ఉన్నారని



ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ అధ్యక్షురాలు పోతుల సునీత, ఏపీ మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో తరువాయి 2లో..

## నాని నోరు అదుపులో పెట్టుకో !

- ఎక్కువగా మాట్లాడితే నీ చిట్టా బయట పెడతా
- కేశినేని నాని కి సవాల్ విసిరిన కేశినేని శివనాథ్
- నానిపై ప్రశ్నాస్త్రాలు
- నానికి ఓపెన్ ఆఫర్ ఇచ్చిన కేశినేని చిన్ని
- దమ్ముంటే కేసులు పెట్టాలి



8లో..

### వైసీపీ పార్టీ నేతలకు
## గుండెల్లో దడ మొదలైంది

బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్,మేజర్న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్ సికమణి సెంటర్ వద్ద నుండి జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ



అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావులి ఎన్నికల ప్రచార రోడ్ షో ను నిర్వహించారు.ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)

# మీ భూమి మీది కాదు

యార్లగడ్డ వెంకట్రావు చదువుకున్న వ్యక్తి. రాజకీ యాలను ఆసరా చేసుకోలేదు. తెలివితే టలతో అమెరికా వెళ్లి సంపద సృష్టించిన వ్యక్తి. ఇక్కడ పిల్లసైకో రౌడీ యిజం, భూకబ్జాలతో డబ్బులు సంపాదించాడు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నేను ప్రజల గెలవాలని ఆకాంక్షిస్తున్నాం. రాష్ట్రం నిలబడాలి. మీ పిల్లల భవిష్యత్తు వెలగాలి. ఆ ఆలోచన కోసమే పని చేస్తున్నాం. ఎక్కడకు వెళ్లిన ప్రజలు బ్రహ్మాండంగా స్వాగతం పలుకు తున్నారు. వైసీపీకి డిపాజిట్లు కూడా రావు. చరిత్ర లో మీరు చూడని విధంగా పిల్ల సైకో ఓడిపోబో తున్నాడు. ఎగిరెగిరిపడ్డావ్...నా దగ్గర తోక జాడిస్తే..తోక కత్తిరిస్తాం..కాని ఎవరిని వదిలిపెట్టం.

**కూటమి మ్యానిఫెస్టో కళకళలాడుతోంది:**

నవరత్నాలుతో ప్రజలను నవమోసాలు చేశాడు జగన్ రెడ్డి. అందుకే మనం సూపర్ సిక్స్ ఇచ్చాం. మన ఎన్నికల మ్యానిఫెస్టో ముందు జగన్ రెడ్డి మ్యానిఫెస్టో వెలవెలబోయింది. మనది కళకళ లాడింది. కూటమి

మ్యానిఫెస్టో హామీలను తప్ప కుండా అమలు చేసే బాధ్యత మాది. ఆడబిడ్డలు సైతం వర్షాన్ని లెక్కచేయకుండా మీటింగ్ కు వచ్చారు. ఇది నేను ఎన్నడూ మరిచిపోలేను. నా గెండెల్లో పెట్టుకుంటాను. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇక్కడ9 సార్లకు గాను 8 సార్లు గెలిచింది తెలుగుదేశమే. యార్లగడ్డ గెలుపు రాసుకోండి.

**గన్నవరం ప్రజలు వీరోచితంగా పోరాడారు:**

తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు నుప్పు పెట్టినప్పుడు, నన్ను జైల్లో పెట్టినప్పుడు మీరు వీరోచితంగా పోరాడారు. త్యాగాలు చేశారు. ఒక క్రమశిక్షణ కలిగిన సైన్యం మాదిరి ముందుకు పోతున్నారు. కూటమి మ్యానిఫెస్టోను ఇంటింటి తీసుకెళ్లండి. ఆడబిడ్డలను ఆదుకునే పార్టీ తెలుగుదేశం. ప్రతీ ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వంద నం కింద ఎంతమంది బిడ్డలుంటే అంతమందికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. ధరలు పెరిగాయి. పెట్రోలు, డీజీల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి. ఎన్నికల ముందు గుద్దులు.. తర్వాత గుద్దులు గుద్దిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. ఆడబిడ్డలు ఆనందం లేరు. అందుకే మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చే బాధ్యత నాది. ఆడబిడ్డలు గన్నవరం నుంచి ఎక్కడికీ వెళ్లాలన్నా, మీ పుట్టిళ్లకు పోవాలన్నా..ఆర్టీసీ బస్సుల్లో ఉచితం గా వెళ్లండి. బేషజాలు లేకుండా వెళ్లండి.. సురక్షితంగా తిరిగి మీ ఇళ్లకు చేర్చే బాధ్యత నాది పవన్ కళ్యాణ్ ది. దోపిడీ రాజ్యం నడుస్తోంది. మద్యం, ఇసుకలో దోచేశారు. పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు. కొండల్ని తవ్వేసిన అనకొండలు వారు. భూ కబ్జాలు పెరిగాయి.

**జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే..మీ భూమి మీది కాదు:**

మీ పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ ఫోటో వేసుకున్నాడు. భూమి మీదా? జగన్ రెడ్డిదా? మీ భూమిపై ఆయన ఫోటో ఎందుకు? మీ తాతలు, తండ్రులు ఇచ్చిన భూమి పత్రాలపై జగన్ రెడ్డి బొమ్మలున్న ఈ పాస్ పుస్తకాలను ఏం చేయాలి. చించి చెత్తబుట్టలో వేయాలా వద్దా? జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే మీ భూమి మీకు కాకుండా పోతుంది. ఒరినల్ పత్రాలు జగన్ రెడ్డి వద్ద పెట్టుకుని మీకు జెరాక్సు కాపీలు ఇస్తానంటున్నాడు. అవి నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు. సాక్షికి గుమస్తా..రాష్ట్రానికి సలహాదారుడైన సజ్జల ఏదైనా చేస్తానంటున్నాడు. మీ భూమి పత్రాలపై ఒక గుమస్తాను పెత్తనం ఏంటి?. ఆ గుమస్తా మీ పత్రాలకు భద్రత కల్పిస్తాడంట. గుమస్తాలు సలహాదారులైతే ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటారు. మన ఆస్తిపై జగన్ రెడ్డి పెత్తనం ఏంటి? ఆస్తులు కొట్టేయడానికి ఇదో కొత్తమార్గం. ల్యాండ్ టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ను జగన్ రెడ్డే నామినేట్ చేస్తాడు. ఆయన చెప్పిందే ఫైనల్. మీ భూములపై న్యాయం చెప్పేందుకు కోర్టులకు కూడా హక్కు లేదంట. దీనిపై జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు. నేడు మీ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు, 10/1 అండంగల్, ఈసీలు ఉన్న జగన్ రెడ్డి సైకోలు భూములను కొట్టేస్తున్నారు. ఇవన్నీ లేకపోతే రేపు మీరేమవుతారు.

**మీరు ఓటు వేయకపోతే..మీ ఇంటికి గొడ్డలి వస్తుంది:**

ఆడబిడ్డలు గుర్తుపెట్టుకోండి. ఎన్నికల్లో ఫ్యాన్ తిరిగితే మీ మెడకు ఉరే. మీరు ఫ్యాన్ కు ఉరి వేస్తేనే మీ ఆస్తులకు రక్షణ. అందుకే, నేను వస్తానే..లాండ్ టెటిలింగ్ యాక్టును రద్దు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్రవేసి మరలా మీకు పాస్ పుస్తకాలు ఇస్తా. రేపు మధ్యాహ్నాం ప్రజలందరూ అన్ని బూతులకు వచ్చి జగన్ రెడ్డి ఇచ్చిన జెరాక్స్ కాపీని చింపి చెత్తబుట్టలో వేయండి. మీ ఆస్తులకు భద్రత కావాలంటే ఉదయం 7 గంటలకే మీరు పోలింగ్ బూతులకు వెళ్లాలి. మీరు ఓటు వేయకపోతే..మీ ఇంటికి గొడ్డలి వస్తుంది. మీకు గొడ్డలి కావాలా?జగన్ రెడ్డి అవినీతి సొమ్మును తిరస్కరించిన ఉద్యోగుల చైతన్యం బ్రహ్మాండం,జగన్ రెడ్డి టీచర్లను వేధించారు. మద్యం షాపుల వద్ద డ్యూటీకి పెట్టారు, టాయ్‌లెట్ల పోటోలు తీయించారు. అందుకే నిన్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగుల్లో టీచర్లందరూ జగన్ రెడ్డిని వ్యతిరేకించారు. పోలీసులు బ్రహ్మాండంగా ఓటువేశారు. ఉద్యోగస్తుల్లో నూటికి తొంభై శాతం మంది మనకే ఓటేశారు. ఇది రాష్ట్రంలోని ట్రెండ్ కు నిదర్శనం. రేపు జరగబోయే ఎన్నికల్లో ఊర్లకు ఊర్లు ఒకటి అవుతాయి. జగన్ రెడ్డి వద్ద డబ్బులుంటే మా దగ్గర నీతి ఉందని ఉద్యోగస్తులు నిరూపించారు. జగన్ రెడ్డి డబ్బులను తిరస్కరించారు. నువ్విచ్చే అవినీతి డబ్బులు మాకొద్దంటూ..మన దగ్గరకు వచ్చి రూ.5, రూ.10 వేలు ఇచ్చి ఎన్నికల ఖర్చులకు ఉంచమని చెప్పారు. ఉద్యోగులలో ఉన్న చైతన్యం బ్రహ్మాండం. వారిని అభినందిస్తున్నా. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం. యార్లగడ్డ వెంకట్రావు వీరోచితంగా పోరాడుతున్నారు. భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నా. పిల్లసైకో అక్రమ కేసులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకు సాగి వీరోచితంగా పోరాడాడు. వెంకట్రావు పోరాటాన్ని నేను గుర్తించాను. భవిష్యత్తులో ఆయనకు సముచితమైన గౌరవం



ఇస్తాం. ఈ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. పిల్ల సైకోను శాశ్వతంగా



భూస్థాపితం చేయాల్సిన అవసరం ఉంది.

బాలశౌరి ఒక మంచి నాయకుడు. జగన్ రెడ్డి నన్ను, పవన్ కళ్యాణ్ లను తిట్టమంటే...తిట్టే సంస్కృతి తనది కాదని అభివృద్ధి చేయడమే తెలుసని బయటకొచ్చిన నాయకుడు బాలశౌరి. జగన్ రెడ్డి ఎంపీ ఇస్తానంటే వద్దని జనసేనలో చేరారు. మంచి మెజారిటీతో గెలిపించండి. పొత్తు ధర్మంలో భాగంగా నారాయణరావుకు సీటు కేటాయించలేక పోయినా అభ్యర్థులకు పూర్తిగా సహకరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ న్యాయం చేసే బాధ్యత నాది. జగన్ రెడ్డితో విసిగిపోయి వారు మన వద్దకు వస్తున్నారు. వారికి కూడా న్యాయం చేస్తాం.

# రాష్ట్రానికి పట్టిన శని చంద్రబాబు

'జగనన్ననే నమ్ముతాం' పేరుతో భారీ మహిళా ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని నెహ్రూబొమ్మ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ శ్రీనివాసమహల్ సెంటర్, చిట్టినగర్, కేఎల్ఆర్ నగర్ తదితర ప్రాంతాల మీదుగా ముందుకు సాగింది. ర్యాలీని ఎమ్మెల్సీ పోతుల సునీత, వాసిరెడ్డి పద్మ, షేక్ ఆసిఫ్ లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పించటమే కాకుండా సామాజిక, ఆర్థిక రంగాల్లోనూ వారు ఎదగటానికి జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారన్నారు. దిశ వంటి చట్టాలను ప్రవేశ పెట్టి మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పించారని గుర్తు చేశారు. చేయూత, ఆసరా వంటి పథకాలు మహిళల అభ్యుదయానికి తోడ్పాటునందించాయన్నారు. అన్ని పథకాలు మహిళల పేరుమీదనే జగన్‌మోహన్‌రెడ్డి అందిచారన్నారు. అలాగే రాష్ట్రంలో 33 లక్షల మంది మహిళలకు వారి పేరు మీద సొంతింటి కలను నెవరేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలందరూ జగన్‌కు మద్దతుగా నిలుస్తారని వివరించారు. చంద్రబాబు పాలనలో అన్ని రంగాల్లోని మహిళలపై దాడులు జరిగాయన్నారు. నేడు ప్రజలకు అండగా ఉంటున్న జగన్ మోహన్ రెడ్డిపై కూటమి పేరుతో పెత్తందార్లుందరూ కలిసికట్టుగా దాడి చేస్తున్నారన్నారు. మహిళలపై దాడులకు చంద్రబాబు కూటమి తెగ బడుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా నేతలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. మహిళా రైతులు, విద్యార్థినులు, ఉద్యోగులు ఇలా మహిళందరిపైనా టీడీపీ కూటమి నేతలు బరితెగించి దాడులుకు దిగుతున్నారని వివరించారు. మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహిళను రాజ్యాధికారంలో భాగస్వాములను



చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మహిళలందరూ అండగా ఉండాలని కోరారు.మహిళల రక్షణే జగన్ ఏజెండా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. మహిళల రక్షణ విషయంలో జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత నిచ్చారన్నారు. రాజకీయాల్లోనూ మహిళలకు అత్యధిక సీట్లు కేటాయించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పథకం చూసినా మహిళలకే ప్రాధాన్యతనిచ్చారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో మహిళలందరూ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, కార్పొరేటర్లు పీ చైతన్యరెడ్డి, మైలవరపు రత్నకుమారి, గోదావరి గంగ, అత్తులూరి ఆదిలక్ష్మి, నగర మహిళా అధ్యక్షురాలు సుభాషిణి, స్థానిక కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెల్లో దడ మొదలైంది

కూడా పనులు ముందుకు సాగ లేదు అని,చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందన్నారు.దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు 20 రూపాయలు పైనే పెంచారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు గారికి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అన్నారు.నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారు అని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని,ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాలలోనే బట్టబయలైందన్నారు.ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటువంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా చంద్రబాబునాయుడు అయితేనే న్యాయం చేస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడిందని కాబట్టి గెలుపు మనదే అని అన్నారు.టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలందరికీ %=ుజ% బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నలను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %ుశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు.ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 10 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్ని గారిని సెంట్రల్ నియోజకవర్గ %మీూా% అభ్యర్థిగా బొండా ఉమా మహేశ్వర రావు గారికి గెలిపించుకోవాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో:-విజయవాడ దుర్గారావు, భత్తుల అప్పారావు, ఉదయ్ భాస్కర్, గాజుల రవి, ప్రభు, కుమారి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### గతంలో ఎన్నడూ జరగని నిజమైన అభివృద్ధి

# జగనన్న ప్రభుత్వ హాయాంలోనే జరిగింది

ఫోటోరైటప్: 10ఎంటిఎం4,5

### మచిలీపట్నం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : 72 సంవత్సరాల మచిలీపట్నం నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని నిజమైన అభివృద్ధి జగనన్న ప్రభుత్వ హాయాం లోనే సాధ్యమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)



తెలిపారు. శుక్రవారం పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) మచిలీపట్నం మండలపరిధిలోని కొత్తపూడి, పెదపట్నం తదితర గ్రామాలలో తీవ్రమైన నది వేసవిని లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. గ్రామాలలో ప్రజలుపెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు ఎదురెల్లి మంగళ హారతులు ఇచ్చి శుభాశీస్సులు తెలిపారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి



(కిట్టు) పలువురు రైతులతో మాట్లాడుతూ గతంలో బలవంతపు భూసేకరణ నోటిఫికేషన్ తో బంధించి మచిలీపట్టణం పోర్టు పేరుతో ఎన్నో వేల ఎకరాలను ఖాళీ చేయించాలని నాడు చంద్రబాబు నాయుడు దుష్ట పన్నాగం పన్నారన్నారు. మరో రోజుల్లో ఎన్నికలు అనగా, మచిలీపట్నం పోర్టు పనుల మొదలుపెట్టేస్తున్నట్లు హడావిడి చేసి రెండు సెంట్ల స్థలంలో 8 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో ఒక శిలాఫలకం ఎంతో ఆర్భాటంగా ఆవిష్కరించింది నాటి తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. 2019 లో జగనన్న ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత, యావత్ కృష్ణాజిల్లాకు నిజమైన పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ జిల్లాను విడదీసి కృష్ణాజిల్లాకు ప్రాధాన్యత ఇచ్చారని జిల్లా యంత్రాంగం ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొన్నాంన్నారు.నిత్యం సముద్రంలో చేపల వేటకు వెళ్లే స్థానిక మత్సకార సోదరులకు సురక్షితమైన రాకపోకలకు వీలుగా 350 కోట్ల రూపాయలతో ఆధునికమైన ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి చేసుకొంటుందన్నారు. కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో మెడికల్ కళాశాల కావాలని మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని అభ్యర్థిస్తే, వెంటనే 550 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల మంజూరు కాబడిందన్నారు. 65 ఎకరాల సువిశాల స్థలంలో వైద్య కళాశాలను అధునాతన వసతులతో నిర్మించారన్నారు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులు ఇక్కడ చేరారరన్నారు. అలాగే ఈ ఏడాది జులై, ఆగష్టు నెలలో రెండవ బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థులు ఇక్కడ అడ్మిషన్లు పొందనున్నారని పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ బోర్డు సభ్యులు వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 15 నుండి అనంతపురంలో

# సౌత్ జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు

గన్నవరం,మే10,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం, అనంతపురం జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘము సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 15,16 తేదీలలో అనంతపురం లో సౌత్ జోన్ (జాతీయ స్థాయి) అండర్ 14 బాల,



బాలికల టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం అధికార పతినిధి, కంబైన్డ్ కృష్ణా జిల్లా ఇంచార్జ్ ధనియాల నాగరాజు శుక్రవారం పత్రికలకు తెలిపారు.జూన్ 15 2010 తరువాత పుట్టిన వారు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రతిభావంతులైన కంబైండ్ కృష్ణా జిల్లా బాల, బాలికలను గుర్తించి ఛాంపి యన్ షిప్ కు పంపడం జరుగుతుందని నాగరాజు తెలిపారు. వివరాలకు 9490798909 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ధనియాల కోరారు.

## వంశీ కి మద్దతుగా నటి శ్యామల ఎన్నికల ప్రచారం

గన్నవరం,(ఉంగుటూరు),మే10,మేజర్‌న్యూస్:గన్నవరం నియోజకర్గం, ఉంగుటూరు మండల పరిధిలోని వేంపాడులో శుక్రవారం వల్లభనేని వంశీతో పాటు బుల్లితెర నటి శ్యామల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె



మాట్లాడుతూ రానున్న ఎన్నికలో జగన్ని మళ్లీ సీఎం చేయాలని అదేవిధంగా గన్నవరంలో మరోసారి ఎమ్మెల్యే వంశీని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కొల్లు రవీంద్ర బాలశౌరి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : శుక్రవారం మచిలీపట్నం 37,40,24,22 డివిజన్లలో తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లూ రవీంద్ర పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచిలీపట్నం ప్రజల ఆకాంక్షలు ఆశలు



నెరవేరాలంటే ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలి అన్నారు. ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ఏకైక నాయకులు చంద్రబాబు నాయుడు పవన్



కళ్యాణ్ మాత్రమే అని అన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మజ్జిగ పంపిణీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ ఆధ్వర్యంలో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు హెచ్ ఓ డి వి. స్వర్ణలత ప్రారంభించారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి శంకర్ నాథ్, ట్రెజరర్ కె రామ్ బాలాజీ పర్యవేక్షించారు. రెడ్ క్రాస్



బృందాన్ని ఆసుపత్రి డాక్టర్ లు, రోగుల సహాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్. హరికృష్ణ, డా.పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి జ్వాలా ప్రసాద్

నందిగామ, మే 10, మేజర్ న్యూస్ : సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,పెన్షన్ల పంపిణీపై జగన్ ప్రభుత్వం పన్నిన పన్నాగం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర కష్టాలు పడుతున్నారని రాష్ట్ర తెలుగు రైతు



అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఆరోపించారు. పట్టణంలో నెహ్రూ నగర్ ఏరియాలో ఈవీయంలో ఓటు వేసే విధానాన్ని చూపిస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని స్థానిక కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వాలా ప్రసాద్ మాట్లాడుతూ వంశపారపర్యంగా తాతముత్తాతలు ఇచ్చిన ఆస్తుల తాలుకా పాస్‌పుస్తకాలపై జగన్‌రెడ్డి బొమ్మ వేయించుకోని ఆస్తి పత్రాలను జిరాక్స్ కాఫీలుగా మార్చడం దుర్మార్గమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో రైతులకు ఎలాంటి రక్షణ ఉండదని తెలిపారు. ఈసారి జగన్ గెలిస్తే ప్రభుత్వ ఆస్తులను, సచివాలయాన్ని తనఖాపెట్టినట్లు రైతుల భూములను కూడా తాకట్టు పెడతారని తెలిపారు. మీకు తెలియకుండానే మీ భూములను అమ్మేస్తారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో సంతకం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దుపై పెట్టి రైతులకు చంద్రబాబు ఉపశమనం కల్పిస్తారని హామీ ఇచ్చారు. స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీకి తంగిరాల సౌమ్య గారికి, పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని) గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపంచాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కొందూరు వెంకటరమణ, ఏమని సూర్యనారాయణ ,వివిధ హెూదాల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలోకి వచ్చిన వారికి ఎమ్మెల్సీ అరుణ్ ఆహ్వానం

నందిగామ,మే10,మేజర్ న్యూస్:కంచికచర్ల ఎంపిపి మలక్ బషీర్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.పార్టీలో చేరిన బడే హజరత్ (బాలకృష్ణ),రహీమ్ షరీఫ్, మన్నాన్ ,సిద్ధిక్ ,బడే హజరత్, తాన్స బడేహజరత్ తదితరులకు కండువాలు కప్ప ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గంలో ఖచ్చితంగా గతం కంటే ఎక్కువ మెజారిటీ తో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విజయం సాధిస్తారు.కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి మేలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో.... పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జగనన్న ప్రభుత్వం కృషి చేసింది.గతంలో పథకాలు కావాలంటే టిడిపి నాయకుల కార్యాలయాల చుట్టూ జన్మభూమి కమిటీ సభ్యుల ఇళ్ల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదని. ఆ విధానానికి స్వస్తి పలికి. ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో ఉండేలా వాలంటీర్ వ్యవస్థను రూపొందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రూపొందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# దళిత ద్రోహి మందా కృష్ణమాదిగ: దాసి జయప్రకాష్ కెనడి

విజయవాడ పశ్చిమ,మేజర్‌న్యూస్: పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన పత్రిక విలేకరి సమావేశంలో దాసి జయప్రకాష్ కెనడీ మాట్లాడుతూ దళితులు, క్రైస్తవులు, ముస్లింలను ఊచకోత కోసిన బీజేపీకి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటనీ, దళితులను



హేళనచేస్తూ అణగదొక్కిన చంద్రబాబుకు వంతపాడుతావా? మందకృష్ణ అని ప్రశ్నించారు. ఆర్థికనేరగాడు సుజనా చౌదరికి ఓటు వేయాలని ప్రజలను కోరటానికి సిగ్గు లేదా, ర్యాలీ చేయడానికి సిగ్గులేదా?, దళితులు, క్రైస్తవులు, ముస్లింలు, బీసీలు, అగ్రవర్ణ పేదలు అందరూ వైసీపీ వెంటే ఉంటారని అన్నారు.ఆసిఫ్ ను భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని,వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు దాసి జయప్రకాష్ కెనడీ అన్నారు. ఈ కార్యక్రమంలో మేదర సురేష్, నగర అధ్యక్షులు బోదాల శ్రీనివాసరావు, కే జోజి, ఇంద్ర కుమార్, వినోద్, దుర్గారావు, నాగరాజు, సురేష్, స్రవంతి, కమలాకర్, రాము, రమేష్, అనిత, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

# మొండితోకకు జన నీరాజనాలు

**-కంచికచర్లలో వైసిపి గర్జన**

**-సత్తా చాటిన పట్టణ వైసీపీ అధ్యక్షుడు వేమా సురేష్ బాబు**

కంచికచర్ల మే 10 మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి మొండితోక ప్రచార ర్యాలీ భారీ జన సందోహంతో జరిగింది శుక్రవారం కంచికచర్ల కి విచ్చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే



డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కికనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది స్థానిక మార్కెట్ యార్డ్ నుండి పట్టణ వైసిపి అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచి వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార ర్యాలీ భారీ జన సందోహంతో నిర్వహించారు కిలోమీటర్ మేర ద్విచక్ర వాహనాలతో ర్యాలీ జరిగింది వందలాది మంది మహిళలు కార్యకర్తలు తరలి వచ్చారు గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రచార రథంపై ప్రచారం చేశారు స్థానిక నెహ్రూ సెంటర్లో మొండితోక జగన్మోహన్రావుకు క్రేన్ సహాయంతో అభిమానులు కార్యకర్తల జై జై ద్వానాల మధ్య భారీ గజమాల వేసి స్థానిక నాయకత్వం తమ అభిమానాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా మొండితోక మాట్లాడుతూ చంద్రబాబు ప్రతినెల ఒకటో తారీఖున చిరునవ్వుతోపెన్షన్లు తీసుకునే అవ్వ తాతల ఉసురు పోసుకున్నాడు అని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ పై ఫిర్యాదు చేయించి వారి సేవలను నిలిపివేయించి వృద్ధులు, వికలాంగులు, వితంతువులను పెన్షన్ల కోసం కార్యాలయాలు, బ్యాంకులు చుట్టూ మండుటెండల్లో తిప్పుతూ వారి కంట కన్నీరు కు కారణమైయడని దుయ్యబట్టారు. జగనన్న వాలంటీర్లను ఏర్పాటు చేయించిప్రతి నెల వారి ఇంటికే పెన్షన్ డబ్బులను, ప్రభుత్వ సేవలను, సంక్షేమ పథకాలను పంపితేఓటమి భయంతో చంద్రబాబు నాయుడు వాలంటీర్లపై ఫిర్యాదు చేయించాడని అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే ప్రజలకు పేదలకు కష్టాలు తప్పవు అన్నారు ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని ప్రార్థించారు మంచి చేసే జగన్ అన్నకు మద్దతు ఇవ్వండి మేలు చేసే ప్రభుత్వానికి ఓటు వేయండి అంటూ ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత సొసైటీ ఛైర్పర్సన్ కాలవ పెద్ద బాబు ఎంపిటిసి సభ్యులు వేమా రోజు రమణి, మాడుగుల మధు బండారుపల్లి నాగపుష్పలీల గుగులోత్ ఇందిరా గ్రంధి ఆదిత్య మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్ మాడుగుల సామియోల్ శేషం మధు గొర్రెపాటి సతీష్ గుగులోత్ శివనాయక్ దేవరకొండ గురవయ్య నారిశెట్టి శ్రీను



మురిమురి పాండురంగారావు ఉప్పు స్వామి దాసరి రాము దేవిరెడ్డి శ్రీనివాసరావు పొన్నపల్లి శ్రీనివాసరావు దేవిరెడ్డి లక్ష్మీనారాయణ బర్రె శంకరావు చట్టి రవి చట్టి పద్మావతి బోడపాటి బాబురావు అమర్లపూడి వెంకట్రావు, తంగిరాల సుజిని క్రీస్తు రాజు శేషం వాసు,దాసరి రాంబాబు దూళ్ళ సాయి దాదె బుచ్చిబాబు యర్రంశెట్టి బాలయ్య బడేటి మల్లీ అమర్లపూడి వెంకటేశ్వరరావు అమర్లపూడి సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మెకానికుల కార్పొరేషన్ కోసం కృషి చేస్తా

మచిలీపట్నం జనసేన పార్లమెంటు అభ్యర్థి బాలసౌరీ

మచిలీపట్నం, మేజర్న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెకానిక్ ల సంక్షేమం కోసం రాష్ట్ర మెకానికల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరీ అన్నారు. మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం మెకానికులు ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాల సౌరికి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర కు తమ



యొక్క మద్దతును తెలియజేస్తూ వారు కోరికలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాలసౌరి మాట్లాడుతూ త్వరలోనే బందరు పోర్టు రేపల్లె రైలు మార్గం ఏర్పాటు జరుగుతుందని మెకానికులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. మచిలీపట్నంలో మెకానిక్ ల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని కూడా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మెకానిక్ లు కూటమి అభ్యర్థులకు తమ మద్దతు తెలియజేస్తారని, మెకానికల్ సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. మచిలీపట్నం టూ వీలర్ మెకానిక్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి శివ నాగేంద్రం, ఉపాధ్యక్షులు గడ్డం చిన్న శివయ్య, కార్యవర్గ సభ్యులు గుడిసె వెంకటరమణ, రాసమ్ శెట్టి సాంబశివరావు కొల్లా వెంకట రాంబాబు ఇతర మెకానికులు పాల్గొన్నారు. అసోసియేషన్ తరపున అభ్యర్థులు ఇరువురికి శాలువాలు కప్పి మెకానికులు బైఖ్ ర్యాలీతో రోడ్ షోలో పాల్గొన్నారు.

# పట్టణంలో హోరెత్తిస్తున్న వలసలు

**పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించిన కూటమి అభ్యర్థి సౌమ్య**

నందిగామ, మే 10, మేజర్ న్యూస్: పట్టణంలో హోరెత్తిస్తున్న వలసలు తాజాగా ఏడు, తొమ్మిది, పదిహేను పదహారు వార్డు నుండి కోటా సుధాకర్, బండారు గోపి, షేక్ ఖాసిం, తురకా గోపి, మాడుగుల శాంసన్ వారి



అనుచరులతో కోట రాజు, మనబోతుల శ్రీరామ్, దారెల్లి బుజ్జి హుస్సేన్ రావుల ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం లో చేరారు. కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ పరిస్థితిలో చంద్రబాబుతోనే అభివృద్ధి జరుగు తుందని నమ్మకంతో పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని, అనేక సామాజిక తరగతులు, వృత్తి పనివార్లకు పని లేకుండా చేశారన్నారు. మరోవైపు ధరల నియంత్రణ లేక సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు నిత్యావసర సరుకులు సైతం కొనుక్కోలేని స్థితి కల్పించారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో పయనించాలి అంటే టిడిపి అధికారంలోకి రావాలి

**మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన**

గన్నవరం, మే 10, మేజర్న్యూస్: సర్వజనుల సంక్షేమం కోసం బాబును తిరిగి రప్పించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామంలో గన్నవరం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి లకు విజయాన్ని చేకూర్చాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలకు సర్వజనులకు మేలు చేసేలా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు తెలుగుదేశం పార్టీ తరపున భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతోహామీ ఇచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులకు 4000 పింఛన్ అమలు చేయడం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా 20 లక్షల ఉద్యోగాల కల్పన మరియు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద 3000 అందిస్తామన్నారు. అదే విధంగా ప్రతి మహిళకు నెలకు 15000 అందించడంతో పాటు తల్లికి వందనం కింద చదువుకుంటున్న ప్రతి చిన్నారికి 15000 అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వడంతో పాటు రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 20 వేల రూపాయలు అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. జగన్ రెడ్డి తన పాలనలో చెప్పింది ఒకటి చేసింది ఒకటి అని వైయస్ జగన్ తాను ఇచ్చిన హామీలలో 90% నెరవేర్చలేదు అన్నారు. అందుకు ఉదాహరణ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ తీస్తానన్నాడని ఆ జాబ్ క్యాలెండర్ ఇవ్వకపోగా ప్రవేట్ కంపెనీలలో సైతం ఉద్యోగాలు రాకుండా కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా చేసాడన్నారు ఫలితంగా యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడితే ఇండస్ట్రియల్ కారిడార్ కు జవజీవాలు అందించి స్థానికంగానే విద్యార్హతకు తగ్గ ఉద్యోగాన్ని అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రతినెల 1వ తేదీ జీతాలు పడాలన్న చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలన్నారు. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్ర లో 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్లో రాజధాని లేకపోయినా ఉద్యోగులకు జీతాలు డి ఏ లు సక్రమంగా అందించిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో పయనించాలి అంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు అభిమానులు సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

# బాబు ఆపు నీ డాబులు-ఎమ్మెల్యే అనిల్ కుమార్

మొవ్వ మేజర్ న్యూస్: తల్లికి కూడు పెట్టని వాడు పినతల్లికి చీర పెడతానని చందంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రజలకు ఇస్తున్న హామీలు అలా ఉన్నాయని రాష్ట్ర ప్రజలు నీ డాబులు నమ్మే స్థితిలో లేరని ఇక ఆపాలని స్థానిక శాసనసభ్యులు పామర్రు వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైలే అనిల్ కుమార్ ఎద్దేవ చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బట్ల పెనుమర్రు గ్రామంలో విస్తృతంగా పర్యటించడంతో గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నేతగా 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర తో పాటు కేంద్రంలో చక్రం తిప్పానని డప్పాలు కొట్టుకునే చంద్రబాబు పేద ప్రజలకు ఒక్క మేలైన చేశారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో దోచుకున్నది దాచుకోవటానికి వారి సమయం అంతా పట్టింది కానీ పేద ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 2014 ఎన్నికల్లో అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలో వచ్చాక హామీలు ఊసేత్తకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. మరలా ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు అంటూ మేనిఫెస్టో ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మరలా మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

# హైకోర్టు తీర్పు పెత్తందారులకు చెంపపెట్టు

మొవ్వ మేజర్ న్యూస్: రాష్ట్రంలో పేద వర్గాలకు అందే సంక్షేమ పథకాల నిధులు విడుదల కాకుండా ఆపాలని తెలుగుదేశం పార్టీ ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడంతో రాష్ట్రంలోని పేద వర్గాలు నష్టపోయారని, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో పెత్తందారులకు చెంపపెట్టు అయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరువోలు సుధాకర్ రావు అన్నారు. వైయస్సార్ ఆసరా, చేయూత, రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ, విద్యా దీవెన, ఈ బీసీ నేస్తం వంటి సంక్షేమ పథకాల నిధులు విడుదల అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మేలు జరుగుతుంది ఏమోనని అక్కసుతో తెలుగుదేశం పార్టీ పేదల పొట్టలు కొట్టిందన్నారు. రాష్ట్రంలోని పేదలకు మేలు చేసి వారి మన్ననలు పొందాలి తప్ప వారికి మేలు జరిగే పథకాల పట్ల అభ్యంతరాలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. హైకోర్టు తీర్పుతో తెలుగుదేశం పార్టీ వారికి కనువిప్పు కలగాలని సుధాకర్ రావు హితవు పలికారు.



# ముస్లిం మైనారిటీలు అందరూ ఏకమై ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

**-టిడిపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్స్ రద్దు**

**-సైకిల్ కు ఓటేస్తే మోడీకి గెలిపించినట్లే : కర్నూలు ఎమ్మెల్యే హాఫీస్ ఖాన్**

నందిగామ, మే 10, మేజర్ న్యూస్ : పట్టణంలో మీడియా సమావేశం ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు తో కలిసి కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హాఫీజ్ మాట్లాడుతూ ముస్లిం



మైనారిటీలందరు ఏకంకండి ఫ్యాను గుర్తుపై ఓటేసి జగనన్నను గెలిపించండి

.చంద్రబాబు బిజెపి కూటమికి ఓటేస్తే ముస్లింల 4 % రిజర్వేషన్లు రద్దయిపోతాయి బిజెపి ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేస్తానని ప్రకటించింది.జగనన్న బహిరంగ సభలో దమ్ము, ధైర్యంతో ముస్లింల 4 % శాతం ఉండి తీరాల్సిందేనని చెప్పారు.ఇది జగనన్న మాట వైయస్సార్ బిడ్డగా మాట కోసం ఎంతవరకు అయినా జగన్ పోరాటం చేస్తారు.ముస్లిం సమాజంలో ఉన్న మతగురువులు, ఇమాములు, మత పెద్దలు అందరూ ఏకతాటిపైకి వచ్చి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలి.ముస్లింలు మనశ్శాంతిగా, ఆత్మగౌరవంతో బతకాలంటే కుల, మతాల మధ్య చిచ్చు లేకుండా అందరూ సమానత్వంతో బతకాలంటే రానున్న ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లను ఫ్యాను గుర్తుపై ఓటేసి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ కోరారు.నందిగామలో మేము అధికారంలోకి వచ్చాక... ఎంతమంది ముస్లింలకు ఉన్నత పదవులు, ఉన్నత అవకాశాలు ఇచ్చామో ముస్లిం సమాజం ఆలోచించాలి.... మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నడూ లేని విధంగా నందిగామ నియోజకవర్గంలో ముస్లింలకు పదవులు వచ్చాయి.గత తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింలకు ఏం చేసిందో ఆలోచించి ఓటు వేయండి. ముస్లింలంతా మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి



గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు దుబాయ్ కరిముల్లా, డాక్టర్ హసీనా బేగం,షేక్ యాకూబ్ అలి,మహమ్మద్ ఆమిన్, మున్నా, ముస్లిం నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టాలి:కేశినేని జానకి లక్ష్మీ

**-ఫ్యాన్ రెక్కలతో అరాచకం సృష్టించారు**

**-36వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం**

**-ప్రచారంలో పాల్గొన్న బొండా సుజాత**

విజయవాడ,మేజర్న్యూస్:రాష్ట్రంలో ఫ్యాన్ చూస్తే ప్రజలందరూ భయపడే పరిస్థితి వుంది. ఫ్యాన్ వేసుకుంటే సంక్షేమ పథకాలు కట్ అవుతాయనే భయంతో ఫ్యాన్ వేసుకోవటం మానేశారు. తొమ్మిది సార్లు కరెంట్ చార్జీలు




పెంచిన జగన్ కి ఓటుతో బుద్ధి చెప్పి ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టాలని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత కలిసి 36వ డివిజన్ లో శుక్రవారం ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డిమార్ట్ బ్యాక్ సైడ్ ప్రారంభమై ఊర్వశి థియేటర్ మీదుగా శాంతి ప్రశాంతి థియేటర్ రోడ్డు, జింఖానా గ్రౌండ్స్ రోడ్డు, స్విమ్మింగ్ పూల్ వరకు సాగింది. ఈ డివిజన్ మహిళలు వీరికి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మంగళహారతులిచ్చారు. ఎన్నికల ప్రచార రథం వైపు వున్న కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత ఓటర్లకి అభివాదం చేయటంతో పాటు, విక్టరీ సింబల్ చూపిస్తూ సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ వస్తుందన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం ఉరకలెత్తనుందని తెలిపారు. ఇక బొండా సుజాత మాట్లాడుతూ మే13 వ తేదీ ఓటర్లందరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎంపిగా కేశినేని శివనాథ్ ను, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ తెలియశెట్టి శ్రీనివాస్, ఇన్చార్జ్ ఇమ్మడి శ్రీరామ ప్రసాద్, సెక్రటరీ దారపనేని సతీషచంద్రమూర్తి తోపాటు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతిభగల విద్యార్థులకు
## స్వచ్ఛంద సంస్థల ఆర్థిక సహకారం

మచిలీపట్నం,మేజర్న్యూస్:పదవ తరగతిలో అత్యధిక మార్కులు సంపాదించిన ఇద్దరు విద్యార్థులకు శుక్రవారం మచిలీపట్నం లంకెశెట్టి ఫ్రెండ్ సర్కిల్ కార్యాలయంలో రూ.89000/-లు కాలేజీ ఫీజు నిమిత్తం స్వచ్ఛంద సంస్థలు అందజేశాయి. మచిలీపట్నం రామకృష్ణ పబ్లిక్ స్కూల్లో 600 మార్కులకు గాను 575 మార్కులు పొందిన సముద్రాల దేవి సాయి సౌజన్య కు మామిడి మురళీకృష్ణ ఫ్రెండ్ సర్కిల్ లింక్ శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కలిసి 41 వేల రూపాయలు అందజేయగా సాయినా వీరబ ద్రయ్య,సాయిన వీర రాఘవ ట్రస్ట్ తరఫున అమెరికా నుండి సరైన సంజా పంపిన 5000 రూపాయలను ఆమె తండ్రి విశ్రాంతి ఎడిషనల్ ఎస్పీ



సాయన సుశీలరావు అందజేశారు. 600 గాను 591 మార్కులు సాధించిన చినముత్యం ఇంటర్ మొదటి సంవత్సరం కాలేజీ ఫీజు నిమిత్తం 40 వేల రూపాయలు మల్లవోలుకు చెందిన గుండు వెంకటేశ్వరరావు మృదుల కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని హార్దిక సంస్థల వారు ఆర్థిక స్తోమత ఉన్నవారు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంశెట్టి ఫ్రెండ్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకశెట్టి బాలాజీ 15 అవార్డు మాజీ కౌన్సిలర్ లంకెశెట్టి వనజ, రిటైర్ ఎడిషనల్ ఎస్పీ సాయిన సుశీలరావు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ, ప్రధాన దాత గుండు వెంకటేశ్వరరావు, న్యాయవాది కమిలి విజయ్ కుమార్, జొన్నలగడ్డ వెంకట నాగరాజు, మచిలీపట్నం మెకానికల్ సంఘం అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు, స్టార్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఎన్డీఏ అభ్యర్థి తంగిరాల సౌమ్య భారీ ప్రచార ర్యాలీ

**-పట్టణ పురవీధుల్లో కదం తొక్కిన కుటమి శ్రేణులు**

**-ప్రత్యేక ఆకర్షణగా అతిధి సినీ హీరో శివాజీ**

**-ఉప్పొంగిన ఉత్సాహం.. కదంతొక్కిన మహిళ లోకం**

నందిగామ, మే 10, మేజర్ న్యూస్ : దోచుకోవడం, దాచుకోవడమే ధ్యేయంగా వేధిస్తున్న మొండితోక బ్రదర్స్ నుంచి విముక్తి కోరుకుంటున్నారు. అందుకోసం వారికి ఓటుతో బుద్ధి చెప్పి బి.జె.పి, జనసే న బలపర్చిన టి.డి.పి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ను భారీ మెజార్టీ తో గెలిపించేందుకు సిద్ధం గా ఉన్నారని సినీ హీరో శివాజీ అన్నారు. నందిగామ పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య భారీ ప్రచార ర్యాలీ ఘనంగా నిర్వహించారు. నందిగామ కాకాని నగర్ సౌమ్య ఇంటి వద్ద నుంచి వేలాది మంది కార్యకర్తలతో శుక్రవారం తంగిరాల సౌమ్య, టిడిపి బిజెపి జనసేన ముఖ్య నాయకులు ర్యాలీ నిర్వహించారు.చైతన్య రథం పై సౌమ్య తో పాటు , సినీ హీరో శివాజీ



ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. పార్టీ ఆఫీసు నుంచి గాంధీ సెంటర్ పాత బస్టాండ్ మీదుగా నిర్వహించే అనంతరం బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా అతిథులు మొండితోక బ్రదర్స్ గత ఐదేళ్లుగా నందిగామలో ఎవ్వర్ని వదిలిపెట్టలేదు. అందరి దగ్గర డబ్బులు వసూలు చేసి వసూల్ బ్రదర్స్ గా తయారయ్యారన్నరు. వీరి ఆగడాలు, జగన్ మోసాలు భరించలేక నందిగామ వైసిపి నాయకులు, కార్యకర్తలు టి.డి.పి లోకి వచ్చేస్తున్నారని, గత నెల రోజులుగా ఈ చేరికలు జరుగుతున్నాయని చెప్పారు. సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ సాధ్యమన్నారు. నందిగామ లో సౌమ్య గెలుపు ఎప్పుడో ఖాయం అయ్యిందని భారీ మెజార్టీ తో విజయం సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, వీర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు కొంండ్రగుంట శ్రీను, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, కార్యదర్శి కోట వీరబాబు, నందిగామ ఎన్నికల పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు , ఎన్నికల ఇన్చార్జి జంపని సీతారామయ్య,జన సేన నియోజకవర్గ ఇంఛార్జి తంబలపల్లి రమాదేవి, బి.జె.పి నాయకులు కే.సీతారామయ్య తో పాటు వేలాదిమంది టి.డి.పి. బి.జె.పి, జన సేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో వినూత్నంగా ఎన్నికల ప్రచారం

**ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించిన అభ్యర్థుల సతీమణులు**

చల్లపల్లి, మేజర్న్యూస్ : తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్ల విజయం కోరుతూ చల్లపల్లిలో వినూత్నంగా ప్రచారం చేపట్టారు. స్థానిక విజయనగర్ కాలనీ, ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులు బాలసౌరి సతీమణి వల్లభనేని భానుమతి, కోడలు స్నికిత, కుటుంబ సభ్యులు స్నిగ్ధ, రాణి, బుద్ధప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మిలు మహిళా నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్ధించారు. రెండు ఓట్లు గాజు గ్లాసు గుర్తుపై వేసి బాలసౌరి, బుద్ధప్రసాద్లకు అఖండ విజయం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు, మేళతాళాలతో పెళ్లిపిలుపుకు వెళ్లినట్లుగా పరివారమంతా తరలివెళ్లటంతో పండగ వాతావరణం నెలకొంది. ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలసౌరి సోదరుడు బాలకోటేశ్వరరావు, నేతలు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సజ్జా చలపతిరావు, అడపా రాంబాబు, కట్టా పద్మావతి, తోట కనకదుర్గ, పిండి రేవతి, ఆకుల స్వభూప్రసాద్, బొందలపాటి వీరబాబు, జివి.తాతారావు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# తుది దశకు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**జనసీరాజనాల మధ్య ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే కొడాలి నానిలి**

**-44వ రోజు గుడివాడ రూరల్ మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే నాని**

**-పథకాలన్నింటిని కొనసాగించాలంటే నిర్ణయించేది ఈ ఎన్నికలే**

**-ఓటమి భయంతో ఎన్డీఏ కూటమి నేతలు విష ప్రచారం మొదలు పెట్టారు**

**-అమెరికా వెళ్లిపోయే వ్యక్తికి ఓట్లు వేస్తే ఏం ఉపయోగం ఉంటుంది**

**-ఇంటింటి అభివృద్ధి చెందాలంటే మళ్ళీ మీ జగనే రావాలి**

**-13వ తేదీ జరిగే పోలింగ్ లో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను నొక్కాలి**

గుడివాడ రూరల్ మేజర్‌న్యూస్:ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. గత 44 రోజులుగా విరామం అనేదే లేకుండా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొడాలి నాని దూసుకుపోతున్నారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం పూట మండలంలోని బొమ్ములూరు%లక్ష్మి నగర్ కాలనీలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని.... సాయంత్రం పూట మండలంలోని కొత్త మల్లయపాలెం....పాత మల్లయపాలెం.... శ్రీకాళహస్తి కాలనీ లో ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కొడాలి నానికి పూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని నివాళులర్పించారు. ప్రతి గ్రామంలో వందలాది మంది తరలివచ్చి ఎమ్మెల్యే కొడాలి నానిను తమ గ్రామాల్లో పూల వర్షంతో నడిపించారు. గ్రామాల వారీగా పర్యటనలు చేస్తూ సీఎం జగన్ కు మద్దతుగా నిలుస్తూ.. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గుడివాడ వైసీపీ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ పథకాలన్నింటిని కొనసాగించాలంటే నిర్ణయించేది ఈ ఎన్నికలేనన్నారు. ఓటమి భయంతో ఎన్డీఏ కూటమి నేతలు.... విష ప్రచారం మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటి అభివృద్ధి చెందాలంటే మళ్ళీ మీ జగనే రావాలన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు అని.. చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమేనన్నారు. చంద్రబాబు సాధ్యం కానీ హామీలు ఇచ్చాడని కొడాలి నాని విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ, అమిత్ షాతో చంద్రబాబు ఉమ్మడి సభలు పెట్టిస్తున్నాడని, మనకు రావాల్సిన ప్రత్యేక హోదా కనీసం ఇప్పటికైనా ఇస్తామని సభల్లో హామీ ఇచ్చారా అని కొడాలి నాని ప్రశ్నించారు. చంద్రబాబు



నాయుడుకి ఏం కావాలి.. దత్తపుత్రుడికి ఏం కావాలి.. దుష్ట చతుష్టయానికి ఏమి కావాలి.. అని వాళ్లకు సంబంధించిన మాటలు మాత్రమే మాట్లాడారని, ప్రజల విషయం వాళ్లకు అనవసరం అని కొడాలి నాని ఎద్దేవా చేశారు. ఇదే చంద్రబాబును నరేంద్ర మోడీ ఇంతటి అవినీతిపరుడు దేశంలోనే లేడు అన్నారని.. నేడు కూటమిలో చేరగానే అదే నోటితో ఇదే వ్యక్తిని మోడీ పొగిడారని అవసరమైతే గాడిద కాళ్లు కూడా పట్టుకునే నైజం చంద్రబాబుది అంటూ విమర్శించారు. ఐదేళ్ల క్రితం ఇచ్చిన మేనిఫెస్టోలో చెప్పిన 99శాతం హామీలను సీఎం జగన్ అమలు చేశారని , విశ్వసనీయతకు మారుపేరు జగన్ అంటూ కొడాలి నాని కొనియాడారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, గుడివాడ రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మట్ట నాగమణి జాన్ విక్టర్, జడ్పిటిసి గొల్ల రామకృష్ణ, ఎంపీపీ గద్దె పుష్పరాణి, వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి, వైస్ ఎంపీపీ గుంజ వంశీ, ఎంపీటీసీలు సింగవరపు రూన్సీ రాణి, గుడివాడ మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసెఫ్, సర్పంచులు



కాటూరి వెంకటేశ్వరమ్మ, గొర్ల రాజేష్, మేడేపల్లి ప్రభాకర్ రావు, ఇస్సా కృష్ణమూర్తి, వెలగలేటి రమ్య, వైస్ సర్పంచులు వరిగంజి పెద్దిరాజులు, గరికిపూడి జ్యోతి, దుంపల వెంకమ్మ, పల్లపోతు శ్రీనివాసరావు, బొమ్ములూరు, లక్ష్మీ నగర్ కాలనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ జెడ్పిటిసి చిన్ని దుర్గాప్రసాద్, గుత్తా నాని, బోయిన సోమశేఖర్, తలారి బాబురావు, దోమ రఘు, గురజాల వెంకటేశ్వరరావు, మెరుగుమాల రవి, కరేటి రవి, ఎర్నేని దుర్గాప్రసాద్, పరిశే వెంకటేశ్వరరావు, మెండ నాగరాజు, మురారి నగేష్, పోలిసేటి కృష్ణ, నేతల సుబ్బారావు, ముత్త సత్యనారాయణ, గోవాడ చంటి, లిగుడివాడ నియోజకవర్గం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ జడ్పిటిసి చిన్ని దుర్గాప్రసాద్, ఉపద్రష్ట రాంబాబు, పిల్లి బెనర్జీ, సురపనేని కళ్యాణ్, కారే జోసెఫ్, కృష్ణాజిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు కళ్లేపల్లి పవన్, డొక్కు రాంబాబు, మేకల సత్యనారాయణ, మొండ్రు వెంకటేశ్వర రావు, లోయ రాజేష్, గుడివాడ ప్రభాకర్, గిరి బాబాయ్, కలపాల కిరణ్, తోట రాజేష్, ఘంటా సురేష్, నల్లమోతు జగదీష్, చుండూరి శేఖర్, క్రేన్ బాబి, అబ్దుల్ రజాక్, గుడ్లవల్లేరు మండల యువజన విభాగ అధ్యక్షుడు గుదే రవి, చుండి బావి, పుల్లేటికుర్తి కృష్ణ, నీరుడు ప్రసాద్, క్రేన్ బాబి, అబ్దుల్ రజాక్, కర్రే నాని, కర్రే చిన్ని, చింతాడి నాగూర్, ఘంటా శ్రీను,పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి పార్టీకి చెందిన నాయకులు భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు

విజయవాడ సెంట్రల్ మేజర్ న్యూస్:మొగల్రాజుపురంలో శుక్రవారం సాయంత్రం టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఇంటి వద్ద వైయస్సార్సీపి పార్టీకి చెందిన నాయకులు భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వర రావు హాజరయ్యి వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.అనంతరం బోండా ఉమా మాట్లాడుతూ వై ఎస్ఆర్సిపి పార్టీ నుండి బొండిలి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ శైలజ , ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అఫ్రోచ్, రాష్ట్ర ఎస్సీ సెల్ వైఎస్ఆర్సిపి నాయకులు పేకేటి రాజశేఖర్, విజయవాడ సోషల్ మీడియా కన్వీనర్ వజీర్, రాష్ట్ర బీసీ సెల్ వైఎస్ఆర్సిపి కార్యదర్శి రోటి బ్రహ్మేంద్ర తదితరులు పార్టీలో జాయిన్ అవ్వడం సెంట్రల్ నియోజకవర్గానికి బలం అని తెలిపారు ఈరోజు యువతకు, ఎస్సి ,బీసీ, మైనారిటీ లాకి విద్య ఉపాధి అవకాశాలు కల్పించిన టువంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని తెలుగుదేశం పార్టీని బలపరచడం అందరి కర్తవ్యం తెలిపారు. ఈరోజు ప్రజలు మేధావులు విద్యార్థులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని ఇందులో భాగంగా బొందిలి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ శైలజ , ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అఫ్రోచ్, రాష్ట్ర ఎస్సీ సెల్ వైఎస్ఆర్సిపి నాయకులు పేకేటి రాజశేఖర్, విజయవాడ సోషల్ మీడియా కన్వీనర్ వజీర్, రాష్ట్ర బీసీ సెల్ వైఎస్ఆర్సిపి కార్యదర్శి రోకెటి బ్రహ్మేంద్ర ల ఆధ్వర్యంలో ఈరోజు సుమారు వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 200 మంది యువకులు, మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారని,ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి దేశ విదేశాలలో అనేక అనేక ఉపాధి అవకాశాలు కల్పించినటువంటి నారా చంద్రబాబునాయుడు గారిని యువత అంతా ముక్తకంఠంతో బాబుని మళ్లీ రప్పిద్దాం అంటున్నారని తెలిపారు. సాంకేతిక నిపుణులు అయిన విద్యార్థులు ఉద్యోగులు తాము ఈ స్థాయికి చేరటానికి తెలుగుదేశం ప్రభుత్వమే కారణమని చెబుతారని అందుకని ఈరోజు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు తర్వాత దేశ విదేశాలలో ఎప్పుడూ రాని విధముగా రోడ్డుమీదకు వస్తున్నారని ఇకముందు అయినా ప్రభుత్వం సిగ్గుపడాలని తెలిపారు.

ఈరోజు ముందుచూపుతో తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయినా యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు నారా చంద్రబాబు నాయుడు త్వరలో కడిగిన ముత్యమల్లె బయటకు వస్తారని ఆశాభావం వెలిబుచ్చారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాధికారం కల్పించిన పార్టీ, వారిని నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ అని ప్రజలు తెలుగుదేశం పార్టీ పక్షానే ఉన్నారని ఈ చేరికలే నిదర్శనం అని తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలో వార్ వన్ సైడ్ కానుందని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, పైడి శ్రీను,జాన్ వలి, పిరియ సోమేశ్వర రావు అమర్నాథ్ బలుసుపటి మహేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు అండగా
# ప్రజాప్రభుత్వం రాబోతుంది

**-టీడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-వైసిపి వీడి టిడిపిలో చేరిన వ్యాపారస్తులు**

**-టిడిపిలో చేరిన 50 మంది ఆర్యవైశ్యులు**

విజయవాడ , మేజర్ న్యూస్ : వ్యాపారస్తులు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుంది. వ్యాపారాలు బాగా జరిగితేనే రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. జగన్ ప్రభుత్వం లో వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాబోయే ప్రజా ప్రభుత్వం వ్యాపారస్తులకి అండగా వుండబోతుందని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్, జాలాది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్యవైశ్య నాయకుడు, వ్యాపారవేత్త వెల్లంపల్లి సుబ్బారాయుడు టిడిపి లో చేరారు. వీరికి మద్దతుగా పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలకు చెందిన దాదాపు 50మంది వ్యాపారస్తులు తెలుగుదేశం పార్టీ లోకి వచ్చారు. వీరందరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఓటు ద్వారా మన రాష్ట్ర భవిష్యత్తును మనమే కాపాడుకోవాలి. మే 13 వ తేదీ అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసే విధంగా చూడాలని కోరారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం మొదలవు తుందని..అప్పుడు వ్యాపారాలు మళ్లీ పుంజుకుంటాయని తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో గోకుల శ్రీనివాసరావు, జి.వి.రావు, రంజిత్ కుమార్, జి.దుర్గా ప్రసాద్, షేక్ వలీ, వై.వి. స్వామి, వెంకట రావు, ఎస్. శ్రీదేవి, జాలాది కిషోర్, టి.బాలకృష్ణ, టి.స్వాతి, సి.వంశీ, చలపతి, శేఖర్ లతో పాటు తదితరులు వున్నారు.



## జగన్ ను గద్దె దించటమే రాష్ట్ర ప్రజల అభిమతం

టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజలందరూ అమరావతి రాజధాని కోసం, పోలవరం నిర్మాణం కోసం, యువత భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షి స్తున్నారు. అందుకే జగన్ ను అధికార పీఠం నుంచి గద్దె దించటమే అభిమ తంగా భావిస్తున్నారని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కి విజయవాడ అమరావతి రన్నర్స్ కేశినేని శివనాథ్ ను కలిసి వారి మద్దతు తెలియజేశారు. అనంతరం వీరితో కలిసి కేశినేని శివనాథ్ అల్పాహార విందులో పాల్గొన్నారు. అమరావతి రన్నర్స్ శుక్రవారం విజయ వాడలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సొసైటీ ఫిటినెస్ గా వుండాలి..హ్యాపీగా వుండాలనే లక్ష్యంగా వీరంతా తెలుగుదేశం పార్టీకి ప్రచారం చేస్తున్నారు. ఈ సైకిల్ ర్యాలీ ఎమ్.జి.రోడ్డులో ప్రారంభించి వి.పి.ఎస్.స్కూల్, మొఘల్ రాజ్ పురం, గుణదల, క్రీస్తురాజుపురం, ఎన్టీఆర్ కాలనీ, వెట్నరరీ కాలనీ, ఎల్.ఐ.సి కాలనీ మీదుగా గురునానక్ కాలనీ లోని ఎన్టీఆర్ భవన్ కి చేరుకున్నారు. అక్కడ కేశినేని శివనాథ్ ను కలిసి వారి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అమరావతి రన్నర్స్ తరపున ఇంతమంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రచారం చేయటం అభినందనీయమన్నారు. మన అందరి కలల రాజధాని నిర్మాణం చంద్రబాబు అధికారంలో రాగానే రెండు ఏళ్లలో పూర్తి చేస్తారని చెప్పారు. ఇక అమరావతి రన్నర్స్ ప్రెసిడెంట్ రావి రమేష్ బాబు మాట్లాడుతూ అమరావతి రన్నర్స్ ఇప్పటి వరకు ఏ పార్టీ జెండా పట్టుకోలేదని, సొసైటీ ఫిట్ నెస్ యువత భవిత కోసం టిడిపికి ప్రచారం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి రన్నర్స్ సభ్యులు సత్యనారాయణ, రమణరావు, సాధినేని సతీష్, లలిత, సుభాని, తనూజ, సుమ, రిషి కాంత్ పాల్గొన్నారు.

# వైసిపి నాయకుల్ని ఇంట్లో పడుకోబెట్టే సమయం ఆసన్నమైంది

**-ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-తిరువూరులో ఎన్నికల ప్రచార ర్యాలీ**
**-ర్యాలీలో పాల్గొన్న స్టార్ క్యాంపెయినర్ వంగవీటి రాధాకృష్ణ**
**-భారీ బైక్స్ తో సాగిన ర్యాలీ**
**-ఘనస్వాగతం పలికిన గంపలగూడెం మండల గ్రామస్తులు**
**-వంగవీటి రంగాకు జోహార్లు చెప్పిన రాధాకృష్ణ**

తిరువూరు, మేజర్ న్యూస్: ఓట్లు అడగటానికి వచ్చే వైసీపీ నాయకులకి ప్రజలు ఇక నో ఛాన్స్ అంటున్నారు. రాష్ట్రాన్ని దోచుకుతిన్న వైసిపి నాయకుల్ని ఇంట్లో పడుకోబెట్టే సమయం వచ్చిందని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. తిరువూరు నియోజకవర్గం గంపల గూడెం మండలంలో స్టార్ క్యాంపెయినర్ వంగవీటి రాధకృష్ణ, ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు లు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తోటమూల గ్రామం ముత్యాలమ్మ గుడి దగ్గర నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచార ర్యాలీ తోటమూల రింగ్ సెంటర్ మీదగా గంపలగూడెం, మేదూరు, గాదేవారి గూడెం, రాజు వారి గూడెం, గొల్లపూడి, ఎర్రమాడు, మునుకుల్ల గ్రామాల్లో పర్యటించి తిరువూరు చేరుకుంది. భారీ బైక్ ర్యాలీ తో సాగిన ఈ ప్రచారానికి ప్రతి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. తోటమూలలో ప్రారంభ



మైన ఈ ర్యాలీ తిరూవూరు చేరుకోవటానికి నాలుగు గంటల సమయం పట్టింది. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తిరూవురులో డ్రైనేజీ సమస్య బాగా వుందని.. అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరి స్తాను. కట్లేరు బ్రిడ్జ కూడా నిర్మించి గంపలగూడెం వ్యాపారం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు.
అనంతరం వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ చేయి చేయి కలుపు చేజారదు గెలుపు అనే వంగవీటి మోహన రంగా గారి మాటలు గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జగన్ ఎన్నోసార్లు బటన్ నొక్కాడు ఒక్కసారి మనం బటన్ నొక్కితే ఎలా ఉంటుందో చూపించాలన్నారు. సింహాలు పులులు అడవిలో ఉండాలని... బైకులు మాత్రమే అసెంబ్లీకి వెళ్లాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకి ఓటేసి ఎంపీ అభ్యర్థిగా కేసినేని శివనాధుని అభ్యర్థిగా కొలికిపోడు శ్రీనివాసరావును గెలిపిం చాలని అభ్యర్థించారు. కోలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామి దాసు చేసిన అవినీతిపై బహిరంగ కు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికి



ఎన్నోసార్లు అడిగినా ఒక్కసారి కూడా సమాధానం చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈసారైనా చర్చికి రావాలని.. సమయం తను చెప్పమన్నా వస్తానని చెప్పారు.

# పట్టణంలో ఎన్డీఏ అభ్యర్థి తంగిరాల సౌమ్య భారీ ప్రచార ర్యాలీ

**-పట్టణ పురవీధుల్లో కదం తొక్కిన కుటమి శ్రేణులు**
**-ప్రత్యేక ఆకర్షణగా అతిథి సినీ హీరో శివాజీ**
**-ఉప్పొంగిన ఉత్సాహం.. కదంతొక్కిన మహిళ లోకం**

నందిగామ,మే10,మేజర్న్యూస్ : దోచుకోవడం, దాచుకోవడమే ధ్యేయంగా వేధిస్తున్న మొండితోక బ్రదర్స్ నుంచి విముక్తి కోరుకుంటున్నారు. అందుకోసం వారికి ఓటుతో బుద్ధి చెప్పి బి.జె.పి, జనసే న బలపర్చిన టి.డి.పి ఎమ్మెల్యే



అభ్యర్థి తంగిరాల సౌమ్య ను భారీ మెజార్టీ తో గెలిపించేందుకు సిద్ధం గా ఉన్నారని సినీ హీరో శివాజీ అన్నారు. నందిగామ పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య భారీ ప్రచార ర్యాలీ ఘనంగా నిర్వహించారు. నందిగామ కాకాని నగర్ సౌమ్య ఇంటి వద్ద నుంచి వేలాది మంది కార్యకర్తలతో శుక్రవారం తంగిరాల సౌమ్య, టిడిపి బిజెపి జనసేన ముఖ్య నాయకులు ర్యాలీ నిర్వహించారు.చైతన్య రథం పై సౌమ్య తో పాటు , సినీ హీరో శివాజీ ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. పార్టీ ఆఫీసు నుంచి గాంధీ సెంటర్ పాత బస్టాండ్ మీదుగా నిర్వహించే అనంతరం బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా అతిథులు మొండితోక బ్రదర్స్ గత ఐదేళ్లుగా నందిగామలో ఎవ్వర్ని వదిలిపెట్టలేదు.అందరి దగ్గర డబ్బులు వసూలు చేసి వసూల్ బ్రదర్స్ గా తయారయ్యారన్నరు. వీరి ఆగడాలు,జగన్ మోసాలు భరించలేక నందిగామ వైసిపి నాయకులు, కార్యకర్తలు టి.డి.పి లోకి వచ్చేస్తున్నా రని, గత నెల రోజులుగా ఈ చేరికలు జరుగుతున్నాయని చెప్పారు. సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ సాధ్యమన్నారు. నందిగామ లో సౌమ్య గెలుపు ఎప్పుడో ఖాయం అయ్యిందని భారీ మెజార్టీ తో విజయం సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, వీర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు కొండ్ర గుంట శ్రీను, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, కార్యదర్శి కోట వీరబాబు, నందిగామ ఎన్నికల పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు , ఎన్నికల ఇన్చార్జి జంపని సీతారామయ్య,జన సేన నియోజకవర్గ ఇంఛార్జి తంబలపల్లి రమాదేవి, బి.జె.పి నాయకులు కే.సీతారామయ్య తో పాటు వేలాదిమంది టి.డి.పి. బి.జె.పి, జన సేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ సజావుగా జరిగేందుకు కృషి చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ సజావుగా జరిగేందుకు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, వీఆర్వోలతో శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ సజావుగా జరిగేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీఆర్వోలు వారి పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రం తనిఖీ చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత విఆర్వోలదే అన్నారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ నిర్వహణ సందర్భంగా 12వ తేదీ మధ్యాహ్నం పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని, పోలింగ్ కేంద్రంలో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని, 12వ తేదీ రాత్రి వారు పోలింగ్ కేంద్రంలోనే బస చేయడానికి అవసరమైన ఏర్పాట్లతోపాటు, వారికి టి, స్నాక్స్, రాత్రి భోజనంతో పాటు 13వ తేదీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, మధ్యలో ఉదయం సాయంత్రం స్నాక్స్ అందించాలని వీఆర్వోలకు సూచించారు. అవసరమైన నిధులు ముందుగానే వీఆర్వోల అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు. పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం సమయానికి అందించాలన్నారు. అందుబాటులో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు తదితర సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. వేసవి కాబట్టి ఉదయం సాయంత్రాలు ఎక్కువగా పోలింగ్ జరగవచ్చు, ఎక్కడైనా పోలింగ్ ఆలస్యం అయితే తగిన విద్యుత్తు లైటింగ్ ఉండేలా చూడా లన్నారు. ఓటర్లకు షామ్యానాలు, కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులైన ఓటర్లకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో మెడికల్ క్యాంపులు పెట్టాలన్నారు. ఓటర్లకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి వోటర్ స్లిప్పులు అందించాలన్నారు. నేరుగా వీఆర్వోలతో మాట్లాడాలని వీసి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సజావుగా జరిపించే బాధ్యత సహాయ రిటర్నింగ్ అధికారులేదే, ఈవీ ఎంలు మోరాయించకుండా ముందుగానే తగిన శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. ప్రతి మండలానికి ఏఎల్ఎంటి లను అందుబాటులో ఉంచుతు న్నామని, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తారన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారులు, తాసిల్దార్ వాహనాలకు జిపిఎస్ అమర్చాలన్నారు. పోలింగ్ సమయంలో ఎక్కడా గొడవలు జరగకూడదని, ఇది పోలీసుల పని అనుకోకుండా, గ్రామాల్లో ఆరా తీసి ఎక్కడైనా గొడవలు జరిగే అవకాశం ఉంటే రిటర్నింగ్ అధికారుల ద్వారా తగిన సమాచారం ముందుగా అందించాలని అన్నారు. మచిలీపట్నం, గన్నవరం, గుడివాడ, పెనమలూరు వంటి అర్బన్ ప్రాంతాల్లో బయట నుండి కొత్త వ్యక్తులు లాడ్జిల్లో బస చేసి పోలింగ్ భగ్నం చేయడానికి కుట్రలు చేసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం గంజాయి వంటి మత్తు పదార్థాలు పంపిణీ అరికట్టాలన్నారు. డిఆర్వో కె చంద్రశేఖర రావు, ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, ఎన్నికల సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్యపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**శేకుబోయిన సుబ్రమణ్యం**

మచిలీపట్నం,మేజర్న్యూస్: ఆర్.కృష్ణయ్య పై దాడి చేసిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని శేకుబోయిన సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. స్థానిక ఈడేపల్లి బీ.సీ సంక్షేమ సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో సుబ్రమణ్యం మాట్లాడుతూ బి. సి




సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య బీ.సీల హక్కులపై దేశ స్థాయిలో అవిశ్రాంతంగా పోరాడుతున్న గొప్ప నాయకుడని కొనియాడారు. దేశంలో బీ.సీ అంటేనే మొదటిగా గుర్తుకొచ్చే వ్యక్తి ఆర్. కృష్ణయ్య అన్నారు. ఆయన పోరాట ఫలితంగా బీ.సీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యాపరంగా అనేక రూపాల్లో లబ్ధి చేకూరుతోందని సుబ్రమణ్యం గుర్తు చేశారు. అలాగే శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ఎనలేని సేవలందిస్తున్నారని కొనియాడారు. అటు వంటి నాయకుని పై తిరుపతి జిల్లా ఏర్పేడులో జరిగిన దాడిని బీ.సీ సంక్షేమ సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన దుండగుల పై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిని వెంటనే శిక్షించాలని సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోగి శివ, నిక్కు రాధాకృష్ణ, జన్ను గోవింద్, బోయిన రమేష్,ఎం. పవన్ కుమార్ తదితర బి. సి. నాయకులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలి

**సూరపనేని రాధాకృష్ణమూర్తి**

హనుమాన్ జంక్షన్, మే 10, మేజర్ న్యూస్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గన్నవరం వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వైసిపి సీనియర్ నాయకులు సూరపనేని రాధాకృష్ణమూర్తి కోరారు. బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలోని లక్ష్మీ పురంలో శుక్రవారం



సాయంత్రం సూరపనేని రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైసీపీ ప్రచారం ఉత్సహంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలలో నూటికి 99 శాతం నెరవేర్చిన ఘనత వైసిపిదే అని అన్నారు. గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ కు, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. గ్రామస్తులకు ఈవీఎం నమూనాను చూపిస్తూ తమ అమూల్యమైన ఓటును మూడో నెంబరు పై బటన్ నొక్కి వల్లభనేని వంశీని, సింహాద్రి చంద్రశేఖర్ ని గెలిపించవలసిందిగా కోరారు. ఈ ప్రచారంలో భారీ ఎత్తుగా కార్యకర్తలు పాల్గొని టపాసులు కలుస్తూ జై జగన్., జై జై వంశీ అంటూ నినాదాలు చేస్తూ విధులో తిరిగారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సర్పంచ్ రెడ్డి రామాంజనేయులు,మాజీ సర్పంచ్ డికొల్లు రమేష్, వేణు, బట్టు జాన్, వార్డు నెంబర్ నత్త విజేయేంద్ర, నంగలం సత్యనారాయణ, నత్త రాజేష్, రాచపూడి డేవిడ్, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు గ్రామంలో జోగి రమేష్ ప్రచారం

కంకిపాడు, మేజర్న్యూస్:మండలంలోని మద్దూరు గ్రామం నందు ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా జోగి రమేష్ ప్రతి ఒక్కరిని కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



